

4 కళ్ల ముందే అక్రమ భవనాలు చర్యలు మాత్రం శూన్యం

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 171 గురువారం 25 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts


# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ



### ఉపరాష్ట్రపతి పర్యటన

**ఘనంగా స్వాగతం పలికిన గవర్నర్, చంద్రబాబు తదితరులు**

**ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్న రాధాకృష్ణన్**

**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్‌కు హాజరు**



**విజయవాడ,సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** తొలిసారి విజయవాడకు వచ్చిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి ఆలయానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ఎండోమెంట్ కమిషనర్ సీహెచ్ రామచంద్ర మోహన్, మంత్రి పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్చంద్, బోత్ర గాంధీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ- సభ్యులను, మీడియా మిత్రులను కలిసి వైస్ ప్రెసిడెంట్ షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆపై ఇంద్రకీలాద్రి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.

మిగతా 2లో...

# భారీగా మెడికల్ సీట్ల పెంపు

**ఎన్నికల దృష్ట్యా పలు ప్రాజెక్టులకు ఆమోదం**

**రూ.6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులు**

**దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్ల పెంపు**

**బీహార్‌కు కేంద్రం వరాల జల్లు -కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు**



న్యూఢిల్లీ **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** అసెంబ్లీ ఎన్నికల వేళ బిహార్‌పై కేంద్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. రాష్ట్రంలో సుమారు రూ. 6వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యవిద్య సీట్ల పెంపునకు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలకు సంబంధించిన వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. బిహార్‌లో రైల్వేకు సంబంధించి మిగతా 2లో...

# పరువు నష్టం నేరంకాదు..

### మార్పులు అవసరం: సుప్రీంకోర్టు

**పరువు నష్టం చట్టాన్ని నేరరహితం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్న సుప్రీంకోర్టు**

**‘ది వైర్’ న్యూస్ పోర్టల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అంగీకారం**

**జేఎన్‌యూ మాజీ ప్రొఫెసర్ వేసిన పరువు నష్టం కేసును సవాల్ చేసిన జర్నలిస్టులు**

**ఇదే అంశంపై రాహుల్ గాంధీ పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉందని గుర్తు చేసిన కపిల్ సిబాల్**

**అన్ని పిటిషన్లను కలిపి విచారించనున్నట్లు ప్రకటించిన సుప్రీం ధర్మాసనం**

2లో.



# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

- ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పుడు మోసం
- వారి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- గిగ్ వర్కర్లకు కేటీఆర్ భరోసా



హైదరాబాద్, **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** గిగ్ వర్కర్స్‌కు కాంగ్రెస్ పార్టీ తీరని ద్రోహం చేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అభయ హస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫాం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో గిగ్ వర్కర్స్ కోసం ప్రత్యేక డిక్లరేషన్ విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫాం వర్కర్స్ యూనియన్ సభ్యులు బుధవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. తాము ఎదుర్కొం టున్న సమస్యలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయడం లేదని అన్నారు. గిగ్ వర్కర్స్‌కు అండగా ఉంటామన్న కేటీఆర్... వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని చెప్పారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు- గిగ్ వర్కర్స్ వెల్ఫేర్

# ‘గ్లోబల్ హెల్త్ కేర్ హబ్’గా హైదరాబాద్

**హెచ్‌సీఏ హెల్త్‌కేర్’ సంస్థ జిసిసి ప్రారంభం**

**హైదరాబాద్‌లో సర్వీస్ ప్రారంభించిన శ్రీధర్ బాబు**



హైదరాబాద్, **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** హైదరాబాద్‌ను ’గ్లోబల్ హెల్త్ కేర్ హబ్’గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ’హెచ్‌సీఏ హెల్త్‌కేర్’ సంస్థ గ్లోబల్ క్యాపబిలిట- సెంటర్ (జీసీసీ)ను ఆయన రాయదుర్గంలో బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ’హెచ్‌సీఏ హెల్త్‌కేర్ ప్రధానంగా అమెరికా, యూకేలలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థకు 190 ఆసుపత్రులు, 2,400 కేర్ సైట్లు- ఉన్నాయి. మొత్తం 3.16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ ఫార్చ్యూన్ 100 కంపెనీ వార్షిక ఆదాయం

# టీజీపీఎస్సీకి హైకోర్టులో ఊరట


- **సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించిన హైకోర్టు**
- **తదుపరి విచారణ వచ్చే నెల 15కు వాయిదా**

హైదరాబాద్, **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్ 1 వివాదంపై హైకోర్టు డివిజనల్ బెంచ్ సంచలన తీర్పు వెలువరించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే నెల 15కు వాయిదా వేసింది. గ్రూప్ 1 పరీక్షపై అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ విచారించింది. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. దీనిపై టీజీపీఎస్సీ హైకోర్టులో అప్పీల్ చేయగా డివిజనల్ బెంచ్ ఈ రోజు విచారించింది. సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



# బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

- కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు



# ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

హైదరాబాద్, **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామపంచాయతీలు మండలాల పరిధిలో రిజర్వేషన్లు ఖరారు ప్రక్రియ చేపట్టారు. మండలలోని ఎంపీటీసీలు సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డిఓలు గ్రామాల్లోని వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు పూర్తి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు..మిగతా 2లో...



# మోడీ అవినీతి పాలనకు ముగింపు

**రాబోయే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం**

**నితీశ్‌ను బీజేపీ మానసికంగా రిటైర్‌మెంట్ చేసింది**

**: కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఖర్గే కీలక వ్యాఖ్యలు**

**సమావేశానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**

పాట్నా **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కేంద్రంలో మోడీ ప్రభుత్వ అవినీతి పాలన ముగింపునకు నాంది పలుకుతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. బీహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ను బీజేపీ నాయకత్వంమిగతా 2లో...



# ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణ

(మొదటి పేజీ తరువాయి)

అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచరం పొందారు. తరువాత అమ్మవారి లడ్డూ ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌కు ఆలయ ఈవో అందజేశారు. తరవాత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి అయ్యాక తొలిసారి విజయవాడ పర్యటనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ దేశానికి అన్నపూర్ణలాంటిది. ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్తోంది. విజయవాడ హాట్ సిటీ–.. కూల్ పీపుల్. ఇది అభివృద్ధి చెందిన గొప్ప నగరంగా మారాలి. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా దూసుకెళ్తోంది. ఈ పర్యటనను నా జీవితంలో మరిచిపోలేను. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవి. ప్రజలందరికీ దుర్గమ్మ ఆశీస్సులు ఉండాలి.. జై ఆంధ్రప్రదేశ్‘ అని ఉపరాష్ట్రపతి అన్నారు. అంతకుముందు విజయవాడ పర్యటన నిమిత్తం గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఉపరాష్ట్రపతికి గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు నాయుడు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి




నుంచి దుర్గమ్మ సన్నిధికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొననున్నారు. మరోవైపు ఉపరాష్ట్రపతి దుర్గమ్మ దర్శనం నేపథ్యంలో ఆలయంలో వీఐపీ, వీవీఐపీ దర్శనాలు నిలుపుదల చేశారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి 6 గంటల వరకు వీఐపీ దర్శనాలు రద్దు చేశారు. వీఐపీలు, వీవీఐపీలు తమకి సహకరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.

# భారీగా మెడికల్ సీట్ల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

రూ.2192 కోట్లతో భక్తియార్‌పుర్–రాజ్‌గిర్–తిలయ్యా డబ్లింగ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక సాహెబ్‌గంజ్–అరెరాజ్–బెతియా మధ్య రూ.3822 కోట్లతో 78.9 కి.మీ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుతో రాజధాని పట్నా–బెతియా మధ్య కనెక్టివిటీ– మెరుగు పడుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వీటితోపాటు– దేశీయ నౌకా నిర్మాణం, సముద్ర రంగాల పునరుజ్జీవనానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ.69,725 కోట్ల ప్యాకేజీకి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర కేబినెట్ మరో నిర్ణయం తీసుకుంది. కొత్తగా 5వేల పీజీ సీట్లకు ఆమోదం తెలిపింది. వీటితోపాటు– కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం మూడో ఫేజ్ కింద 2028–29 నాటికి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 5023 ఎంబీబీఎస్ సీట్లను పెంచాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు సంబంధించి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పూర్తి మార్గదర్శకాలు జారీ చేయనుంది. దేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ వైద్య విద్య సీట్లలో భారీ పెంపునకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. 5,023 ఎంబీబీఎస్ సీట్లను పెంచడానికి, ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడ్ కోసం సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఫలితంగా దేశంలో వైద్య విద్య సామర్థ్యాన్ని గణనీయంగా పెంచేందుకు వీలవుతుంది సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్ 3వ దశ కింద ప్రస్తుత ప్రభుత్వ వైద్య కళాశాలల అప్‌గ్రేడేషన్ ద్వారా 5,000 కొత్త పోస్ట్‌గ్రాడ్యుయేట్ సీట్లు–, 5,023 ఎంబీబీఎస్ సీట్లు– పెంచేందుకు ఆమోదం తెలిపింది. తాజా మార్పులతో దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్లు– 1,18,190కి, పీజీ సీట్లు– 74,306కి చేరుకుంటాయి. మొత్తం రూ.15,034.50 కోట్ల బడ్జెట్ (2025–26 నుంచి 2028–29 వరకు)తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తారు. ఇందులో కేంద్రం వాటా రూ.10,303.20 కోట్లు– కాగా.. రాష్ట్రాల వాటా రూ.4,731.30 కోట్లు. ఈ విస్తరణ వైద్యులు, స్పెషలిస్టుల సంఖ్యను పెంచి గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మెరుగుపరుస్తుంది. ఇది విద్యార్థులకు మరిన్ని వైద్య వృత్తి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టించడంతోపాటు– భారతదేశాన్ని సరసమైన ఆరోగ్య

సేవల గ్లోబల్ హబ్‌గా మార్చుతుంది. ఇప్పటికే దేశంలో 808 మెడికల్ కళాశాలలో 1,23,700 ఎంబీబీఎస్ సీట్లు– ఉన్నప్పటికీ, డిమాండ్‌కు తగ్గట్టు సామర్థం పెంచడం అవసరమని ప్రభుత్వం గుర్తించింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ మార్పుల అమలుకు మార్గదర్శకాలు వెంటనే జారీ చేస్తుంది. ఈ నిర్ణయం యూనివర్సల్ హెల్త్ కవరేజ్ లక్ష్యాన్ని సాకారం చేస్తూ, దేశ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

# మోడీ అవినీతి పాలనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

మానసికంగా రిటైర్‌మెంట్ చేసిందని ఆరోపించారు. దీన్ని అది బాధ్యతగా భావిస్తుందని వ్యాఖ్యానించారు. పాట్నాలో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రారంభోపన్యాసంలో ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. ఖర్గే అధ్యక్షతన పాట్నాలోని సదాకత్ ఆశ్రమంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్య నేతలు హాజరయ్యారు. స్వాతంత్ర్యం తర్వాత బీహార్‌లో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే మన ఓటరు జాబితాను అధికారికంగా ట్యాంపింగ్ చేస్తున్న వేళ మన రాజ్యాంగాన్ని, ప్రజస్వామ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ చేయాలని ఖర్గే సూచించారు. ఇలాంటి సమయంలో బీహార్‌లో సీడబ్ల్యూసీ సమావేశాన్ని నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు. మోడీ ప్రభుత్వం దౌత్యపరంగా విఫలమవడం వల్లే మన దేశం అంతర్జాతీయంగా సమస్యలు ఎదుర్కొంటున్నదని ఖర్గే దుయ్యబట్టారు. ఎవరినైతే ప్రధాని తన స్నేహితులుగా చెబుతున్నారో వారే ఇప్పుడు భారత్‌ను సమస్యల వలయంలోకి నెట్టారని ఆరోపించారు. సరిగ్గా 85ఏండ్ల కింద రామ్‌గఢ్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో మొదటి రాజ్యాంగ ప్రతిపాదనను ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేసుకున్నారు. మహాత్మా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభారు పటేల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా పలువురు కలిసి దేశ పౌరులకు "ఒక వ్యక్తి, ఒక ఓటు" హక్కును కల్పించారని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది నిష్పాక్షికమైన, పారదర్శకమైన ఎన్నికలు అని ఖర్గే అన్నారు. కానీ ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత గురించి నేడు తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి బదులుగా, ఈసీ అఫిడవిట్లను డిమాండ్ చేస్తోందని తెలిపారు. లక్షలాది మంది ప్రజల ఓట్లను తొలగించడానికి దేశవ్యాప్తంగా కుట్ర జరుగుతోందని, బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్))ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్‌ను ప్రస్తావిస్తూ ఆయన ఆరోపించారు. ఓటు దొంగతనం అంటే దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, బలహీనులు, పేదలకు చెందిన రేషన్లు, పెన్షన్లు, మందులు, పిల్లల స్కాలర్‌షిప్‌లు, పరీక్ష ఫీజులను దొంగిలించడమేనని ఖర్గే విమర్శించారు. 'ఓటర్ అధికార్ యాత్ర' బీహార్ ప్రజలలో అవగాహన పెంచిందని చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బహిరంగంగా మద్దతుగా నిలిచారని ఆయన అన్నారు.

# గ్లోబల్ హెల్త్ కేర్ హబ్'గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

70 బిలియన్ డాలర్లు అని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఇలాంటి దిగ్గజ సంస్థ అమెరికా వెలుపల భారత్‌లో తన మొట్టమొదటి జీసీసీని ఏర్పాటు– చేసేందుకు తెలంగాణను ఎంచుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇది హైదరాబాద్‌కు ఉన్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు నిదర్శనం అని పేర్కొన్నారు. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు– చేసిన ఈ కేంద్రంలో హెచ్ సీఏ హెల్త్ కేర్ 75 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 620 కోట్లు–) పెట్టుబడి పెట్టనుందని తెలిపారు. ఈ జీసీసీ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా ఆరోగ్య సంరక్షణలో నాణ్యత, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందన్నారు. ఐటీ–, స్లపై చైన్, ప్రొక్యూర్‌మెంట్, మానవ వనరులు, ఫైనాన్స్, అకౌంటింగ్ తదితర విభాగాల్లో ప్రస్తుతం 1200 మందికి, 2026 నాటికి 3 వేల మందికి కొత్తగా ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. హైదరాబాద్ గ్లోబల్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు ముఖద్వారంగా ఎదుగుతోందని, ప్రపంచ స్థాయి ఆసుపత్రులు, 800కు పైగా ఫార్మా కంపెనీలు, ప్రముఖ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ జీసీసీలు, అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలతో గ్లోబల్ హెల్త్ కేర్ హబ్ గా రూపాంతరం చెందుతోందని వివరించారు. అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూనే సరసమైన ఆరోగ్య సంరక్షణను ప్రపంచానికి అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, ఐటీ– సలహాదారు సాయికృష్ణ, హెచ్ సీఏ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మైక్ మార్క్, గ్లోబల్ క్యాపబిలిటీ– సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్, హైదరాబాద్ సెంటర్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ అతుల్ కపూర్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ సి ఏ హెల్త్‌కేర్ ఓ ప్రముఖ అమెరికన్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రొవైడర్‌గా హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. 4 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన ఈ కేపబిలిటీ– సెంటర్‌లో ఆర్టిఫిషియల్ ఇం–టె–లిజెన్స్ , మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, అనలిటిక్స్ రంగాలలో ప్రతిభావంతులను తీర్చిదిద్దడంపై దృష్టి సారించనుంది. కాగా జీసీసీ, హెచ్ సి ఏ హెల్త్‌కేర్ కెపబిలిటీ– సెంటర్ గ్లోబల్ ఆపరేషన్స్‌కు కీలకమైన హబ్‌గా పని చేస్తుంది. టెక్నలాజికల్ ఆవిష్కరణలను ప్రోత్సహించి అధిక నాణ్యత గల హెల్త్‌కేర్ అందించేందుకు ఈ సెంటర్ దన్నుగా పని చేయనుంది. 2025 చివరి నాటికి హెచ్‌సీఏ హెల్త్ కేర్ గ్లోబర్ కేపబిలిటీ– సెంటర్ హైదరాబాద్‌లో 75 మిలియన్ డాలర్ల పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఒక్క ఏడాదిలోనే 1,200 మందికి ఉద్యోగ అవకాశాలు 2026 నాటికి మరో 3 వేల మందికి జాబ్స్ రానున్నాయి.

## బిసి రిజర్వేషన్లపై హైకోర్టులో పిటిషన్లు

● కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, **సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త)** : బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కేటాయిస్తూ ప్రభుత్వం తెస్తున్న జీవోపై హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సరికాదని పిల్ దాఖలు కాగా... బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో పిటిషనర్లపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో కథనాల ఆధారంగా పిల్ ఎలా వేస్తారని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం పత్రికల్లో వచ్చిన వార్తలను పరిగణలోకి తీసుకోలేమని స్పష్టం చేస్తూ.. రిజర్వేషన్ల అంశంపై దాఖలైన పిటిషన్లను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వుల జారీ చేసింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఆదేశాలు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. రిజర్వేషన్లు 50 శాతానికి మించితే స్థానిక సంస్థల్లో ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని పిటిషనర్లు పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ ఇస్తే 50 శాతం దాటు–తుందని.. సుప్రీంకోర్టు తీర్పు, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం 50 శాతం మించకూడదని పిటిషన్లు వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఆ రెండు పిటిషన్లను కొట్టివేసింది.

# పరువు నష్టం నేరంకాదు..

## మార్పులు అవసరం: సుప్రీంకోర్టు

పరువు నష్టం చట్టాన్ని నేరరహితంగా మార్చాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రముఖ న్యూస్ పోర్టల్ 'ది వైర్' సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సందర్భంగా ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

'ది వైర్' న్యూస్ పోర్టల్‌లో ప్రచురితమైన కొన్ని కథనాలు తన ప్రతిష్ఠకు భంగం కలిగించాయని ఆరోపిస్తూ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) మాజీ ప్రొఫెసర్ అమితా సింగ్ క్రిమినల్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసులో 'ఫౌండేషన్ ఫర్ ఇండిపెండెంట్ జర్నలిజం' (ది వైర్ మాతృసంస్థ), దాని ఎడిటర్ అజోయ్ ఆశీర్వాద్‌లకు జారీ అయిన నోటీసులను రద్దు చేయాలని కోరుతూ వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. క్రిమినల్ పరువు నష్టం చట్టానికి సంబంధించిన ఇదే అంశంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లు కూడా సర్వోన్నత న్యాయస్థానంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఆయన వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ తాజా పిటిషన్‌ను కూడా పాత పిటిషన్లతో కలిపి విచారిస్తామని స్పష్టం చేసింది.

## ఈనెల 29న స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల?

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమావేశమయ్యారు.

స్థానిక సంస్థల ఎన్నికలను రెండు లేదా మూడు దశల్లో నిర్వహించాలని జిల్లాల కలెక్టర్ల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు అందాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలంటే పోలీసు, పోలింగ్ సిబ్బంది ఎక్కువ సంఖ్యలో అవసరం అవుతారని, అంత మొత్తం లో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు తమ వద్ద లేరని కలెక్టర్లు ఎన్నికల సంఘానికి నివేదించారు. తమ వద్ద ఉన్న సిబ్బంది ఆధారంగా రెండు, మూడు విడతల్లో పోలింగ్?నిర్వహించాలని కోరారు. రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని చిన్న జిల్లాలకు సంబంధించిన కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా.. సమస్యాత్మక గ్రామాలు, మండలాలు ఉన్న జిల్లాల కలెక్టర్లు మాత్రం మూడు విడతల్లో ఎలక్షన్స్ నిర్వహించాలని నివేదించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన రిజర్వేషన్ల ప్రక్రియను అధికారులు గోప్యంగా ఉంచారు. బీసీ రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ప్రభుత్వం జీవో జారీచేసిన అనంతరమే రిజర్వేషన్లు ప్రక్రియకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ, బుధ, లేక గురువారం విడుదల చేయనుంది.

మరోసారి ప్రభుత్వంతో సంప్రదించి ఎన్ని విడుతల్లో ఎన్నికలు నిర్వహించాలనే దానిపై నిర్ణయం తీసుకొనున్నారు. అన్ని అనుకున్నట్లు జరిగితే ఈ నెల 29న షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది, అక్టోబర్ రెండో వారంలో ఫస్ట్ విడత నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది, నవంబర్ 10 కల్లా సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తుంది.

## ధ్వజారోహణంతో తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్శంచిన చంద్రబాబు



**తిరుమల సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త)** : అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టం ధ్వజారోహణం వైభవంగా జరిగింది. బుధవారం సాయంత్రం మీనలగ్నంలో ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ నిర్వహించిన ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాత్రి తొమ్మిది గంటలకు నిర్వహించే పెద్దశేష వాహన సేవతో బ్రహ్మోత్సవాల వాహన సేవలు ప్రారంభమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన తొలి ధర్మకర్తల మండలి హయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు తితిదే సిద్ధమైంది. ఉత్సవాలను పురస్కరించుకుని సీఎం చంద్రబాబు దంపతులు ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టు– వస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బుధవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా గాయత్రి అతిథి గృహం వద్ద చంద్రబాబు, లోకేశ్‌కు తితిదే చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ స్వాగతం పలికారు. ఈరోజు రాత్రికి తిరుమలలోనే బస చేయనున్న చంద్రబాబు.. 25న ఉదయం 9.10కి వెంకటాద్రి నిలయానికి చేరుకుని ఏఐ ఇంటిగ్రే–టె–డ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితరాలను ప్రారంభిస్తారు. 9.50 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి తిరుపతి చేరుకుంటారు. అనంతరం 10.40కి తిరుగు ప్రయాణమవుతారు.

# గిగ్ వర్కర్లకు ద్రోహం చేసిన కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

బోర్డు ఏర్పాటు–, బీమాతో కూడిన సామాజిక భద్రత, సరైన వేతనాలతో పాటు– మరణించిన కార్మికులకు పరిహారం చెల్లింపు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీల అమలు బాధ్యతను తీసుకుంటానన్న రాహుల్ గాంధీ, వీరి సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని విమర్శించారు. గిగ్, ప్లాట్‌ఫాం కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తే బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని కేటీ–ఆర్ తెలిపారు. కేవలం ఓట్ల కోసం హామీలు ఇచ్చి విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవా–టైపోయిందని, కాంగ్రెస్ కు చిత్తశుద్ధితో ఉంటే గిగ్ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గిగ్ కార్మికుల సంక్షేమాన్ని కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వారి భద్రత, గౌరవం, హక్కులను కాపాడటం ప్రభుత్వ నైతిక, రాజకీయ బాధ్యత అని కేటీ–ఆర్ స్పష్టం చేశారు. 'గిగ్ వర్కర్స్'కు కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ–ఆర్ అన్నారు. అభయహస్తం డిక్లరేషన్‌లో గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే రేవంత్ సర్కార్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన గిగ్ వర్క్లంల్గ÷న అహ్మద్ బిన్ అబ్దుల్ ఖదర్, శ్యామ్ సుందర్, లొకుర్తి నరేశ్‌లకు ప్రభుత్వం ప్రకటించిన ...5 లక్షల ప్రమాద బీమా పరిహారం ఇప్పటికీ అందలేదని తెలిపారు. వీరి కుటు–ంబాలు అవసరమైన అన్ని పత్రాలను సమర్పించినప్పటికీ పరిహారం అందలేదన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ ప్రజలకు సేవలు అందించిన గిగ్ వర్కర్లకు కాంగ్రెస్ ద్రోహం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన గిగ్ వర్కర్స్ కుటు–ంబాలకు తక్షణమే ...5 లక్షల పరిహారాన్ని చెల్లించడంతో పాటు– గిగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డును వెంటనే ఏర్పాటు– చేయాలని డిమాండ్ చేశారు.

# రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ లక్ష్యం

## . రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి





**ఖమ్మం బ్యూరో/సెప్టెంబర్24(జర్నలిస్ట్ వార్త):** రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం లక్ష్యం మనిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం ఖమ్మం రూరల్ మండలం యం. వెంకటాయపాలెం గ్రామంలో 15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న 9 వేల 700 మెట్రిక్ టన్నుల శీతల గోదాముల నిర్మాణానికి జిల్లా కలెక్టర్, సిపి లతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 10 సంవత్సరాల కాలంలో గత పాలకులు గిడ్డంగుల సామర్థ్యం 3 లక్షల మెట్రిక్ టన్నుల పెంచితే, మన ప్రజా ప్రభుత్వం 5 లక్షలకు పైగా మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణ పనులు చేపట్టిందని, రాబోయే 3 సంవత్సరాలలో వీటిని పూర్తి చేస్తామని అన్నారు. గిడ్డంగుల సంస్థ ద్వారా గతంలో ఎన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్ గా కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, 9700 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ ను 15 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని, సంవత్సర కాలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం పూర్తి చేసి, వాణిజ్య పంటలు పండించే రైతన్నలకు ప్రైవేటు కంటే అతి చౌకగా కోల్డ్ స్టోరేజ్ అందుబాటు లోకి తీసుకుని వస్తామని అన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రైతుల రుణమాఫీ పూర్తి చేసామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతులను రాజు చేయడమే లక్ష్యంగా నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేస్తున్నా మని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల యూరియా సమస్య ఏర్పడితే ఢిల్లీలో రైతుల పక్షాన పోరాటం చేసి రైతులకు యూరియా సరఫరా చేసామని, రాబోయే వారం రోజులలో యూరియా సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడతల్లో తప్పని సరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని అన్నారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 15 కోట్ల అంచనాతో చేపట్టిన కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషకరమని, కోల్డ్ స్టోరేజ్ కోసం అవసరమైన 10 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని, మంత్రి ఆదేశాల మేరకు కోల్డ్ స్టోరేజ్ కు డబుల్ లైన్ రోడ్డు అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో స్థానికంగా రైతులకు మేలు జరుగుతుందని, ఉద్యానవన శాఖ పంటల ఉత్పత్తి పెరుగుతుందని, మిర్చి రైతులకు కూడా కోల్డ్ స్టోరేజ్ ఉపయోగ పడుతుందని అన్నారు. రైతులు కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం కాన్సున్న నేపథ్యంలో పంటల మార్పిడి విధానం అమలు చేయాలని, లాభదాయక పంటల సాగు వైపు దృష్టి సారించాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గిడ్డంగుల శాఖ ఆధ్వర్యంలో పెద్ద గోడౌన్ రైతులకు అందుబాటులోకి వచ్చి భవిష్యత్తులో రైతులు మార్కెట్లో పంట మంచి ధర సాధించేందుకు కోల్డ్ స్టోరేజ్ మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణంతో ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి బాటలు పడతాయని సిపి ఆకాంక్షించారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ స్థానిక రైతులకు ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ చరిత్రలో మొట్టమొదటి సారిగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, దీనిని రైతులు పూర్తి స్థాయిలో ఉపయోగించు కోవాలని అన్నారు. మంత్రి సూచనల మేరకు రాష్ట్రంలో మరో 5 లక్షల టన్నుల గోదాములు నిర్మించి గిడ్డంగుల సంస్థ సామర్థ్యం 10 లక్షల టన్నులకు పెంచేందుకు కృషి చేస్తున్నామని, ఇప్పటికే మూడు లక్షల టన్నుల గోదాముల నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండి కొర్ర లక్ష్మీ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు

# రాకుండా అన్ని ఏర్పాట్లు చెయ్యాలి

## -అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి/సెప్టెంబర్24(జర్నలిస్ట్ వార్త):** ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఖరీఫ్ సీజన్ 2025–26 ధాన్యం కొనుగోలు సంసిద్ధతపై వివిధ శాఖల విభాగాలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు ముఖ్యమైన సూచనలు జారీ చేశారు.వరి సేకరణ కార్యకలాపాలు సజావుగా సాగడానికి అన్ని విభాగాలు పూర్తిస్థాయి సిద్ధతతో ఉండాలని ఆదేశించారు. పిపిసి ఇన్‌ఛార్జీలకు శిక్షణ కార్యక్రమాలను ఈ వారంలోపుగా నిర్వహించాలని సూచించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రారంభానికి ముందు రైస్ మిల్లర్లు అవసరమైన బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలని స్పష్టం చేశారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, తూనికలు కొలతల శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున డైరీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**హుజూరాబాద్ సెప్టెంబర్24 (జర్నలిస్ట్ వార్త):** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలోని నాగార్జున డైరీ ఆవరణలో బుధవారం బతుకమ్మ సంబరాలు కన్నుల పండుగగా నిర్వహించారు శ్రీమతి అహల్య ప్రభాకర్ రావు సిబ్బందితో కలిసి ప్రారంభించగా ప్రతినిత్యం డైరీ విధులతో నిమగ్నమైన సిబ్బందికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేసి కోలాహలంగా ఆటపాటలతో ఆనందంగా గడిపారు రకరకాల పువ్వులను సేకరించి అందంగా పేర్చిన బతుకమ్మలను చేతపట్టుకుని డైరీ వద్దకు చేరుకున్న మహిళలు ఎంతో కోలాహలంగా ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించగా చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరీ ఎండి పోల్సాని ప్రభాకర్ రావు డైరెక్టర్ గణేష్ రావు పి సీఈవో కృష్ణ ప్రసాద్ ఏ జి యం సుధాకర్ రావు ప్లాంట్ మేనేజర్ మాటూరి శ్రీనివాస్ మెయింటెనెన్స్ మేనేజర్ సంతోష్ క్యూ సి మేనేజర్ శ్రీనివాస్ తదితరులు బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు.

## రామాలయంలోశివలింగ నవగ్రహ ప్రతిష్టాపనకు నగదు అందజేత



**గణపురం/సెప్టెంబర్24 (జర్నలిస్ట్ వార్త):** ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు పూజ అనంతరం రాబోయే కార్తీకమాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా కీర్తిశేషులు కలంగా రి నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమార్తె మల్లాడి సరిత శ్రవణ్ కుమార్ రెడ్డి 10000 రూ ఆలయ కమిటీ చైర్మన్ అయిన తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలిగౌడ్ మాదాసు అర్జున్ గౌడ్, ఉయ్యాల భిక్షపతి గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్ దయ్యాల భద్రయ్య పాండవుల భద్రయ్య తదితర భక్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో త్వరలో బంగారు శివ నంది అవార్డు

### - మేకల పద్మ యాదవ్



**ఖమ్మంబ్యూరో/సెప్టెంబర్24 (జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం నివాసి స్వచ్ఛంద సంస్థ సేవకురాలకు హైదరాబాద్ లోని నాంపల్లి నందు గల పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ లో గల ఎన్.టి.ఆర్. ఎ. ని ఆడిటోరియంలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం ఆధ్వర్యంలో విశ్వజనని ప్రతిభ పురస్కారాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు మరియు ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్న ఖమ్మం నివాసి ఫౌండర్ %డ% ప్రెసిడెంట్ నేచర్ ఎనిమల్ కేర్ సెంటర్ మేకల పద్మ యాదవ్ కి ఆమె చేసే సేవలను గుర్తించి విశ్వజనని ఫౌండేషన్ ద్వారా బంగారు శివ నంది అవార్డు సినీప్రముఖులు , రాజకీయ ప్రముఖులు, అతిరథ మహారథులు చేతుల మీదుగా అందుకో బోతున్నారు. పద్మ మాట్లాడుతూ ఈ నంది అవార్డు ఇస్తున్నందుకు నాకు సంతోషం గా ఉంది. మీరు మరింత బాధ్యత పెంచారు. మీ అందరికీ అభినందనలు తెలిపారు. పద్మకి అనేక మంది అభినందించారు. చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం నకు పద్మ ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి శ్రీనివాస్ రెడ్డి చేయూత



**రాయపర్తి/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గట్ల సత్యనారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం మృతుని కుటుంబాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్,2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి చేయూత నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,సంధి వంశీధర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకయ్య, గబ్బేట యాకయ్య, గుడెల్లి వెంకటయ్య, గుగులోత్ చందు నాయక్, పసునూరి శ్రీనివాస్, కోలా కొమురయ్య, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్,శివమణి, మెరుపోజు సునీల్, కోలా నాగరాజు, ఐలయ్య, బోయిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు

### -ఆర్థిక మద్దతు అందించడం ప్రభుత్వ లక్ష్యం.. -రైతుల ఆత్మగౌరవం, సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు..

### -మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి





**అశ్వరావుపేట/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** అశ్వరావుపేట డివిజన్లో కొత్తగా ఏర్పాటు అయిన వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ కమిటీ రైతు సంక్షేమానికి ముఖ్యమైన ఘట్టంగా రైతు సహాఫ కమిటీ చైర్మన్ ... 24 మంది సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం, 966 ఇల్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ, అలాగే కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 19 లబ్ధిదారులకు 19,02,204 చెక్కుల పంపిణీ కార్యక్రమం అశ్వారావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ సుంకవెల్లి వీరభద్రరావు , 24 సభ్యులు నియామక పత్రాలు అందుకుని ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పేదవర్గాల ఆత్మగౌరవం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రతి పేదవానికి నిజమవ్వాలని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు, ఆర్థిక మద్దతు, భరోసా , భద్రత అందించడం ప్రధాన లక్ష్యం అని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే గ్యాస్, గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన త్వరత సుమారు 11 లక్షల మందికి నూతన రేషన్ కార్డులు, సుమారు 7 లక్షల మంది పాత రేషన్ కార్డులలో పేర్ల నమోదు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. ఈ విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అయ్యాయని, ప్రతి పేదవానికి హక్కులు, వసతులు సులభంగా అందించబడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎటువంటి ఆర్భాటాలకు పోవటం ఏది చేయగలమూ ఏది చేయలేమూ అని అంచనాతో ప్రతి వర్గానికి చెబుతూ పేదవాడి గౌరవానికి భంగం కలగకుండా ఉండేవిధంగా పేదవాడి ఆత్మగౌరవంతో బతికే విధంగా పేదవాడికి పూర్తి మద్దతుగా ఈ ప్రభుత్వం నిలబడుతుందని మంత్రి స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని ప్రతి పేదవారికి మంచి చేసే కార్యక్రమాన్ని ఈనాడు ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది పేదవారి ఆత్మగౌరవాని వారి భరోసా భద్రత కల్పించే విధంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పేదవారికి అందిస్తున్నామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా విడతల వారీగా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే ఈ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం నుండి ఫౌండేషన్ గృహప్రవేశాల వరకు విడతల వారీగా లబ్ధిదారునికి ఖాతాలో నేరుగా ప్రతి సోమవారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పేదవారు ఎక్కడా తలదించుకో కూడదనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల పేదవారి అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదన్నారు.అనంతరం మంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, హౌసింగ్ పిడి రవీంద్రనాథ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబూరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, రైతులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పండగ సెలవులలో జాగ్రత్తలు పాటించాలి




**వర్ధన్నపేట/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** బతుకమ్మ దసరా పండుగల రోజుల్లో ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు, దొంగతనాలు జరగకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులు, బంగారం, దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు వహించాలని, దొంగతనాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మండలంలోనీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలని కోరారు. బతుకమ్మ దసరా పండుగ వేళ చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామని, పట్టణాలలో గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియా వాట్సప్ స్టేటస్ లలో గ్రామానికి వెళుతున్నాము అని సమాచారం పెట్టవద్దనీ, పట్టణ, గ్రామాల్లో పగలు రాత్రి తిరిగే వారి పట్ల నిఘా పెట్టాలని హెచ్చరించారు. ఊరు వెళ్ళేటప్పుడు ఖరీదైన వస్తువులను ఇంట్లో పెట్టకపోవటమే మంచిదన్నారు. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని, పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ గస్తీ ముమ్మరం చేయడం జరిగిందని తెలిపారు.

# కళ్ల ముందే అక్రమ భవనాలు

## చర్యలు మాత్రం శూన్యం

-నామమాత్రపు నోటీసులు

- చూచి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు.

-ప్రభుత్వ ఖజానాకు గండి..!.

నిజం తెలిసి నిస్తేజములో అధికారులు

- డబ్బుకు అధికారులు దాసోహమా...!.

-ఇది నిజంగా నిర్లక్ష్యమా..?.

-కల్లూరు లో ఆగని అక్రమ నిర్మాణాలు.

-పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని అధికారులు.



**కల్లూరు/సెప్టెంబర్24(జర్నలిస్ట్ వార్త)**
సరైన అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించే భవనాలు లేదా నిర్మాణాలు అక్రమ కట్టడాలు అంటారు. అలాంటివే కల్లూరు మున్సిపాలిటీలో అనేకం. ఇలాంటి అక్రమ నిర్మాణాలను ఆపడానికి ప్రభుత్వ అధికారులు న్యాయవ్యవస్థలు ప్రజాసంఘాలు నిరంతరము కృషి చేస్తాయి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు వెనకడుగు వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.కళ్ళ ముందే అక్రమ భవనాలు నిర్మిస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో శూన్యం అధికారులు మాత్రం నామమాత్రపు నోటీసులు ఇచ్చి చూచిచూడినట్లు వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడం వలన ప్రభుత్వ ఖజానాకి భారీగా గండిపడుతున్న పరిస్థితి కనపడుతుంది. ఇంత జరుగుతున్న నిజం తెలిసి నిస్తేజములో అధికారులు ఉన్నారా లేదా డబ్బుకు అధికారులు దాసోహం అయ్యారన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మున్సిపల్ అధికారులు కళ్ళకు గంతలు కట్టుకున్నారని అనుమానం ప్రజల్లో పెరుగుతుంది. అక్రమ భవనాల నిర్మాణాల విషయములో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం ఇది నిజముగా నిర్లక్ష్యమా...? లేక లంచాల మత్తులో భాగమా..?అని మున్సిపాలిటీ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని బహుళ అంతస్తులు, భవనాలపై పత్రికలో కథనాలు, మీడియాలో ప్రచారం జరుగుతున్న కల్లూరులో ఆగని అక్రమ నిర్మాణాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రచారం జోరుగా చర్చ సాగుతుంది. బరితెగించి అక్రమ కట్టడాలు చేపడుతూ ఉంటే అడ్డుకట్ట వేయడం ఎవరి తరం కాదా ప్రజలు అంటున్నారు. అక్రమ కట్టడంలను అరికట్టే అధికారి ఎవరు...? ఉన్నత అధికారులు భారతం పడితే తప్ప వీరి ఆగడాలు ఆపలేమంటూ మున్సిపల్ ప్రజలు గుసగుసలాడుతున్నారు. గతంలో మేజర్ గ్రామపంచాయతీ పరిధి, మున్సిపల్ లో అక్రమ నిర్మాణాలపై ప్రస్తుతం, కొత్తగా వచ్చిన అధికారులు సిబ్బంది చర్యలు తీసుకోలేమని లిఖితపూర్వకంగా రాసి ప్రజలకు ఇస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. ఇలా కల్లూరు మున్సిపల్ లో అధికారులు,సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది అక్రమ నిర్మాణాలను వెనకేసుకు రావడం ఏమిటని ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్న చర్యలు తీసుకోకుండా పత్రికలో వచ్చిన అవినీతి అక్రమాల కథనాలపై స్పందించకుండా నాకు సంబంధం లేదని చేతులెత్తేయడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. కల్లూరు మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయి లేక ఇన్చార్జిల పరిధిలో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వాటిని తుంగలో తొక్కి అనేక అక్రమ నిర్మాణాలు చేపట్టారు వాటిపై ప్రస్తుతం చర్యలు తీసుకుంటారో లేదో అన్న సందేహం కలుగుతుంది. ఆగస్టు 23న ఎన్జీవో కొల్లి అశోక్ చౌదరి రాత పూర్వకంగా సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. ఫిర్యాదులు వచ్చిన చర్యలు తీసుకోకపోవడం ఏమిటని దానికి తోడు పత్రికలో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్ స్పందించకపోవడం విడ్డూరంగా మారింది.కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని పురపాలక సంఘము నందు 3 నుండి 5 అంతస్తుల అక్రమ నిర్మాణంలు, అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆక్రమ నిర్మాణాలకు అసలు అనుమతులు ఉన్నాయా.? లేవా.? అన్నదానిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మున్సిపల్ అధికారులు వివరణ:**
అనుమతులు లేని 52 అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

# వందలాది మంది మహిళలతో కలిసి బతకమ్మ ఉత్సవాలు

## బతుకమ్మ ఆడిన....సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే,





**సత్తుపల్లి/సెప్టెంబర్24(జర్నలిస్టు వార్త):**
సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో సత్తుపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో సత్తుపల్లి బాలికల ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన బతకమ్మ సంబరాల్లో ప్రభుత్వ ఉద్యోగులు,వేలాది మంది మహిళలు, సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టూడెంట్స్ తో కలిసి బతకమ్మ ఉత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి , డాక్టర్ మట్టా దయానంద్. సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు మరియు సత్తుపల్లి నియోజకవర్గం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమాయి. తెలంగాణ రాష్ట్ర%శ్% లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి అందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు తో ప్రజలు సంతోషం గా వున్నారానితీలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ నరసింహ, ఎఫ్ డీ ఓ,ఎంపీడీఓ, ఎంఆర్ ఓ, ఏస్ ఐ, సిడిపిఓ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, మున్సిపల్ ఉద్యోగులు, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, పట్టణ మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# పేద ప్రజల కడుపు నింపుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

.నేను ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు పారదర్శకంగా పథకాల అమలు -.స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

.గత ఎమ్మెల్యే ఏనాడూ అభివృద్ధిని పట్టించుకోలేదు -.ఎవరెంత రెచ్చగొట్టిన అభివృద్ధి పైనే నా దృష్టి





**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 24 (జర్నలిస్ట్ వార్త) :**
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ సంక్షేమ పథకా లు పారదర్శకంగా అమలవుతాయాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.చిల్పూర్ మండలకేంద్రంలోని వరలక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబా రక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ గత ఎమ్మెల్యే పనులు, పథకాలు, పదవులు అమ్ముకోవడమే తప్ప ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. 15ఏళ్ళు నియోజకవర్గం చాలా నష్టపోయిందని, నేను ఆ నష్టాన్ని పుడ్చే ప్రయత్నం చేస్తుంటే నన్ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని అన్నారు. అతని పేరు కూడా నేను పలకదల్చుకోలేదని, అతని పేరును ప్రజలు మర్చిపోయారు, పార్టీలు మర్చిపోయాయని ఏద్దేవా చేశారు.ఎవరెంత రెచ్చగొట్టిన నేను రెచ్చిపోనని నా ద్యాస అంతా నియోజకవర్గ అభివృద్ధి పైన మాత్ర మే ఉంటుందని వెల్లడించారు.నియోజకవర్గ అభివృద్ధి కి 1026కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. నాపై ఉన్న గౌరవంతో, నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నియోజకవర్గ అభివృద్ధి కి తొడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసి ల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ అర్జున్, మార్కెట్ డైరెక్ట ర్లు, దేవస్థాన డైరెక్టర్లు, ఎంపీడివో, ఏవో, సంబంధిత అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో వాహనాలను తనిఖీ చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

-పత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు





**వైరా/సెప్టెంబర్24 (జర్నలిస్ట్ వార్త):** ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తున్న వాహనాలను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ బుధవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సరైన పత్రాలు లేని వాటిపై కేసులు నమోదు చేశారు. ప్రతి వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం ఎంవీఐ మాట్లాడుతూ వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. లేనిపక్షంలో నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని వెల్లడించారు. రోడ్డు భద్రత సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడుకు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కాలం చెల్లిన వాహనాలను నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి వివేకానంద యూత్ ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యుడు గొలుసుల భాస్కర్ తండ్రి గొలుసుల ఒగ్గయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం బాధిత కుటుంబాన్ని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ముద్రబోయిన శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు చెనబోయిన కుమార్,యూత్ గౌరవ అధ్యక్షులు బోనగిరి సతీష్,క్యాషియర్ అందె వెంకటమల్లు,యూత్ ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్.కోశాధికారి కత్తి రవి,శ్రీనివాస్, సురేష్,సాగర్,విజయ్,ఉదయ్,సురేష్,సభ్యులు రాజు,శరత్,రాజు,దిలీప్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ





**రాయపర్తి/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని పెరికేడు గ్రామ పరిధిలోని గుంటూరు పల్లి లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని వీరయ్య, శివరామాపురం గ్రామంలోని సుభాష్ తండా కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ వార్డ్ నెంబర్ భూక్యా సికిందర్ తండ్రి భూక్య చెంద్య నాయక్ లు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా బుధవారం వారి చిత్రపటాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళులు అర్పించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.అనంతరం మండలంలోని మొరిపిరాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పారుపల్లి సుధాకర్ రెడ్డి, జానకమ్మ బండ తండాకు చెందిన రాందాస్ నాయక్, సూర్య తండా గ్రామానికి చెందిన మునావత్ హన్మంతు, అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుండగా బాధితులను మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజి ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, చిన్నాల రాజబాబు, గారే నర్సయ్య, జాజు నాయక్, లేతాకుల రంగారెడ్డి, చిలువేరు సాయి, అని రెడ్డి యాకూబ్ రెడ్డి,చందు రాము, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభ్యున్నతికి ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు కటికి కిరణ్



**తల్లాడ/ సెప్టెంబర్24(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల బీసీ సెల్ అధ్యక్షులు గోగుల రాఘవ ఆధ్వర్యంలో మండల బీసీల యొక్క సమావేశాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ నందు ధర్నా చౌక్ లో బీసీల సంక్షేమం కోసం జిల్లా అధ్యక్షులు నారాయణ వరకు శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్ష చేపడుతున్నారని. భవిష్యత్ తరాలలో బీసీలకు అధిక ప్రాధాన్యత కోసమే అని బీసీలుగా పడ్డ అవమానాలు భవిష్యత్ తరాల కోసం బీసీలు ఎవరు ఇబ్బంది పడకూడదని విద్యా, ఉద్యోగాల్లో పాటు రాజకీయాల్లో కూడా బీసీల యొక్క నాయకత్వాన్ని పెంచాలని ఇది పార్టీలకతీతంగా బీసీ సమాజాన్ని ఏకం చేయడం కోసం చేస్తున్న దీక్ష అని దానికి మండలంలోని 27 గ్రామపంచాయతీల నుంచి ఖమ్మంలో జరిగే దీక్షను ప్రతి ఒక్కరూ దగ్గరుండి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు చెప్పడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు అందరూ ఏకతాటి మీద నిలవాలని కోరారు. అనంతరం మండల బీసీ నాయకులతో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ పోస్టర్ ను విడదల చేశారు. మండల బీసీ నాయకులు మాట్లాడుతు 400 మంది బీసీ నాయకులు ఈ కార్యక్రమానికి బయలుదేరుతారని చెప్పడం జరిగింది. 26వ తారీఖున ఉదయం 10 గంటల నుంచి తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతం నుంచి సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల బీసీ నాయకులు అందరూ చేరుకొని భారీ ర్యాలీతో బయలుదేరుతారని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజి ,శ్రీకాంత్, కటికి , షేక్ మీర్జా ,బీసీ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## హైవే రోడ్డు పై ఆధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీసులు




**%బయ్యారం/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):**
మహబూబాబాద్ జిల్లా ఎస్పి ఆదేశానుసారం బయ్యారం మండలంలో పోలీసులు నిఘా వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు.అధునాతన టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలను అమర్చే విధంగా చర్యలు తీసుకున్నారు.ఇల్లందు మహబూబాబాద్ హైవే పై రామాలయం నుంచి రామచంద్ర పురం వెళ్లే మార్గంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నేషన్ సీసీ కెమెరాలు బుధవారం ఏర్పాటు చేశారు.మండలంలో అసాంఘిక చర్యలు జరుగకుండా కెమెరాల సహాయంతో పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని స్థానిక ఎస్ఐ తిరుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఖాజావుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ వార్త TELTEL/2023/87607 అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక
గురువారం 25 సెప్టెంబర్ 2025

# పరిశ్రమల విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం

## టిజిఎన్పిడిసిఎల్ జనగాం జిల్లా ఎస్ఈ వేణుమాధవ్

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 24 ( జర్నలిస్ట్ వార్త ) :** జిల్లా పరిధిలో ఉన్న పరిశ్రమల విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని టిజిఎన్పిడిసిఎల్ జనగాం జిల్లా ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. స్టేషన్ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని (ఎన్పిడిసిఎల్) డివిజన్ కార్యాలయంలో బుధవారం (హెచ్టీ సర్వీస్)పరిశ్రమల విద్యుత్ వినియో గ దారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎన్పిడిసిఎల్ జనగాం జిల్లా ఎస్ఈ తంగెళ్ళపల్లి వేణుమాధవ్ మాట్లాడుతూ స్టేషన్ ఘన పూర్ డివిజన్ పరిధిలోని (హెచ్టి) పరిశ్రమల వినియోగ దారులకు విద్యుత్ సరఫరాలోని సమస్యలు అడిగి తెలుసుకున్నామని వారి పరిశ్రమల సరఫరాలోని ప్రతీ సమస్యను వీలైనంతవరకు పరిష్కరిస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ ఆపరేషన్ డిఈ ఎలిశెట్టి రాంబాబు,ఘనపూర్ ఏడిఈ పి రణధీర్ రెడ్డి, ఘనపూ ర్ టౌన్ ఏఈ పి శంకర్, టెక్నీకల్ ఏఈ శ్వేత, పారిశ్రామి క వేత్తలు పాల్గొన్నారు.



# ప్రధాని మోడీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు

**స్టేషన్ ఘన్పూర్/ సెప్టెంబర్24 ( జర్నలిస్ట్ వార్త) :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిన సందర్భంగా భారతీ య జనతాపార్టీ మీడియాకన్వీనర్ కాదుగాయ రమేష్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా బిజెపి అధ్యక్షుడు సౌడ రమేష్ ఆదేశానుసారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో పోలుబోయిన జోగులు అధ్యక్షతన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లా డుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రానిక్, మందులపైన, రైతులకు సంబంధించినటువంటి వస్తువుల పైన, వాహనాలపైన జిఎస్టి తగ్గుదల కోసం పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా, న్యాయం చేకూరే విధంగా ఈ జీఎస్టీ సవరణ సంస్కార బిల్లు తీసుకురావడం జరిగిం దని అన్నారు.



ఇందులో భాగంగా నిత్యవసర వస్తువు లు వెన్న నెయ్యి12 నుంచి 5 శాతం,కొబ్బరి నూనె, పాలు, బాదం పాలు, జీడిపప్పు, బియ్యం 18 నుంచి 5 , రైతులకు సంబంధించిన టాక్టర్స్ 12 నుంచి 5 , ట్రాక్టర్ భాగాలకు 18 నుంచి 5, గృహ సామాగ్రి, సిమెం టు 28 నుంచి 18 , ఎలక్ట్రానిక్ టెలివిజన్ 28 నుంచి 18 కి, సోలార్, వాటర్ హీటర్ సిస్టం 12నుంచి 5కు ఇలాగే అనేక వస్తువులపై జిఎస్టి తగ్గింపు చేయడం జరిగిందని,ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నార నితెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా జనగామజిల్లా కన్వీనర్ కదుగాయ రమేష్,బిజెపిజిల్లా అధికార ప్రతినిధి తోకల సంపత్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కందుకూరి రజనీకర్, బూతు అధ్యక్షులు దొరం శ్రీనివాస్, నరాల నరసయ్య, పల్లెపు కనకరాజు, వంగ శివ, బసవరాజు అనిల్, దున్నపోతు ల గణేష్, కలకొల్ల ప్రవీణ్,భాషబోయిన క్రిష్టయ్య, పోల బోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముక్తార్ పాషా 5 వ వర్ధంతి సందర్బంగా ప్రముఖుల ఘన నివాళి





**బయ్యారం/సెప్టెంబర్ 24( జర్నలిస్టు వార్త):** బయ్యారం మండలం కొత్తపేటలో సిపిఐ (ఎం.ఎల్.) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు,ఇఫ్టూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముఖ్తార్ పాష 5వ వర్ధంతి సభ పార్టీ జిల్లా నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిధిగా పార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ నిత్యనిర్బంధంలో సైతం విప్లవ రాజకీయాల వెలుగులో చివరి శ్వాస వరకు కామ్రేడ్ ముక్తార పాష పని చేశాడని వారు అన్నారు. రాజకీయ నిబద్ధత,ఆచరణలో పట్టుదల కలిగిన నికర్షణ విప్లవ నాయకుడని వారు అన్నారు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు వదిలి కష్టజీవుల రాజ్యం కోసం,కార్మిక,కర్షకుల జీవితాలలో వెలుగులు నింపడం కోసం తను జీవించినంత కాలం పనిచేశాడని కొనియాడారు. క్రమశిక్షణకు మారుపేరుగా,చిత్తశుద్ధితో రాజకీయాలను ఆచరించి చూపిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని వారు కీర్తించారు. శత్రువులు దాడులను,తోటి విప్లవకారుల ఘర్షణలను గుండెనిర్భరంతో ఎదుర్కొన్నరని అని తెలిపారు. కామ్రేడ్ ముక్తార్ పాషా అమృత విప్లవ ఉద్యమానికి తీరనిలోటని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవల్సిన గురుతరమైన బాధ్యత మనందరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఇదే ఆయనకి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు తెలిపారు. సంతాప సభలో రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు,ఊకే పద్మ,యాకన్న,పుల్లన్న,గుగులోత్ సక్రు, ఏపూరి వీరభద్రం పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ,పూనెం బిక్షం,తుడుం వీరభద్రం,తోకల వెంకన్న, రామచంద్రుల మురళి,రామగిరి బిక్షం, నేతకాని రాకేష్,బానోత్ నరసింహ, బానోత్ హెూలీ,యాకూబ్ పాష,గౌని భద్రయ్య,ఇర్రి రవి,గణేష్,వీరభద్రం, బొల్లం సోమక్క, దొడ్డి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన విప్లవ సంస్థల విలిన సభ





**బయ్యారం /సెప్టెంబర్ 24 (జర్నలిస్ట్ వార్త):** సిపిఐ( ఎంఎల్ )న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూషనరి (ఎన్డిఆర్) రెండు విప్లవ సంస్థల విలీన సభ బుధవారం అమరుడు కామ్రేడ్ ముక్తార్ పాషా ప్రాంగణంలో గాంధీ సెంటర్ క్రీడా మైదానంలో నిర్వహించారు. సభకు ముందు బయ్యారం సంత రోడ్ నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా ఎస్బిఐ బ్యాంకు నుండి గాంధీ సెంటర్ వరకు భారీ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత కామ్రేడ్ మేక రామ్ రెడ్డి, కామ్రేడ్ సనప పొమ్మయ్యలు వహించారు. సభ ప్రారంభంలో గోదావరి లోయ విప్లవోద్యమంలో అమరులైన వీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరులకు జోహార్లు అర్పిస్తూ విప్లవ పాటలతో సభ ప్రారంభమైంది. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రటిక్ రివల్యూషనరి (ఎన్డిఆర్) రాష్ట్ర సెంటర్ నాయకులు కామ్రేడ్ కే అనంతరెడ్డి లు ప్రసంగిస్తూ.. విప్లవోద్యమంలో మితా వాదం, అతివాదం తీవ్ర నష్టాలు కలిగించిందని, మిత వాదం, ఈనాడు విప్లవోద్యమానికి తీవ్ర ప్రమాదకరంగా మారిందన్నారు. దేశంలో పాలకవర్గాలు స్వదేశీ , విదేశీ సంపన్న వర్గాలకు సేవ చేస్తున్నాయని, దేశ సంపదను దోచిపెట్టడంలో మునిగాయని అన్నారు. ఈ అర్థవలస, అర్థ భూస్వామ్య వ్యవస్థను కూలదోయడానికి రూపొందించుకున్న విప్లవ కార్యక్రమాన్ని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటనా పోరాటల వెలుగులో పనిచేయడానికి రెండు విలువ సంస్థలు సుదీర్ఘంగా చర్చించుకుని విలీనమయ్యాయని పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజాన్ని ప్రయోగిస్తూ లౌకికవాద శక్తులను, విప్లవశక్తులను, ప్రశ్నించే గొంతులను, హత్య చేయడం, నల్ల చట్టాలను ప్రయోగించి జైళ్ళలో పెట్టడం, మామూలు అయిందని అన్నారు. మధ్యభారతంలో అడవుల్లో ఉన్న కనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు దారదత్వం చేయడాన్ని, ఆదివాసి ప్రజలపై దారున హింసకాండను ప్రయోగిస్తుంది. నేడు ఆపరేషన్ కగారు పేరుతో అంతిమ యుద్ధం చేస్తూ వందల మందిని బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యాకాండను జరుపుతుందని అన్నారు. దేశంలో పౌర సమాజం, మేధావులు, మావోయిస్టులు కోరిన విధంగా శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.
నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష సాధన కోసం అమరుల త్యాగాలు వారు కన్న కలలను నిజం చేయడానికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీగా వర్గ పోరాటాలు నిర్వహిస్తామని ప్రతిన పూనారు.
ఈ సభలో కామ్రేడ్ బానోత్ ఊక్లా, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కామ్రేడ్ మల్లేష్ పి వై ఎల్ రాష్ట్ర నాయకులు, కామ్రేడ్ ఎస్.కె మదార్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఐ (ఎంఎల్) రామకోటి ఐకమ్స్ రాష్ట్ర నాయకులు, న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పోలూరి శ్రీనివాస్, కామ్రేడ్ బానోత్ రామ్ సింగ్ ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి, తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ , ప్రజాసంఘాల, జిల్లా, రాష్ట్ర నాయకులు గొగ్గల పాపారావు, రామచంద్రు, కే భాస్కర్ రెడ్డి, బండపల్లి వెంకటేశ్వర్లు, కవిత, హెచ్ యాకయ్య, అరుణోదయ నాయకులు దంతాల నారాయణ, బుజ్జయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, పి వై ఎల్ నాయకులు శివ, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌కి కొత్త స్టేషన్ హౌస్ అధికారి శ్రీధర్ రావు

**హనుమకొండ బ్యూరో /సెప్టెంబర్24(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో అధికారి బదిలీ జరిగింది. ఇక్కడి స్టేషన్ హౌస్ అధికారి సీ.ఐ. ప్రవీణ్ కుమార్ బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో కె. శ్రీధర్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో అనుభవసంపన్నుడైన శ్రీధర్ రావు క్రమశిక్షణ, కఠినతర విధానాలతో మంచి పేరు సంపాదించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టడంతో స్థానిక ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూశాంతి భద్రతలు కాపాడటం, ప్రజల సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించడం తన ప్రధాన కర్తవ్యం అని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు




# జీఎస్టీ తగ్గింపుపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**-బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**




**బయ్యారం/ సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** బతుకమ్మ,దసరా పండుగకు ముందే ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేద కుటుంబాలు కూడా సంతోషంగా ఉండేలా జీఎస్టీ సంస్కరణలను అమలులోకి తెచ్చాడని, జీఎస్టీ సంస్కరణలు పేదలకు వరమైతే.. వ్యాపారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని బిజెపి బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతు పేద కుటుంబాలకు రోజువారి ఖర్చులు తగ్గించే విధంగా నిత్యవసర వస్తువులపై 5 శాతం నుంచి జీరో శాతం పన్నుల వరకు తగ్గించడం ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ద్విచక్ర వాహనాలు, టీవీలు, ఏసీలు, సిమెంట్ ధరలు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ద్వారా మధ్యతరగతి ప్రజానీకానికి ఉపశమనం లభించిందన్నారు. వ్యవసాయ యంత్రాలు,నీటిపారుదల పరికరాలు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతులకు వ్యవసాయ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. మోదీ ప్రభుత్వం ఎప్పటిలాగే రైతు స్నేహపూర్వక ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుందన్నారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా డ్రింక్స్, లగ్జరీ వస్తువులపై 40 శాతం ఉపయోగపడే శాతం పన్ను విధించారని, హెల్త్ ఇన్సూరెన్స్ పై జీఎస్టీ 18 శాతం నుంచి జీరో శాతానికి తగ్గించి పిల్లలకు నాణ్యమైన వైద్యం అందించే విధంగా మోడీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో విద్యార్థులకు వస్తువులకు జీఎస్టీ మినహాయింపు ఇచ్చిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోయరని,ఇటు తెలంగాణలోనూ..ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజలపై విపరీతంగా ట్యాక్స్ లు వేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని శ్రీనివాస్ ఆవేదనను వ్యక్తం చేశారు.

# మహనీయుల మార్గంలో నడవాలి

**-తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి**

**-దళిత ప్రజా సంఘాల నాయకుల ఘన సన్మానం**






**వరంగల్/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** మహనీయుల మార్గంలో నడవాలనితెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం లో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘంవరంగల్ జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కారింగుల సురేష్ గౌడ్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య మాదిగ మాట్లాడుతూ సర్వాయి పాపన్ననీ ఆదర్శంగా తీసుకొని గత 15 సంవత్సరముల నుండి మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎనలేని సేవలు అందించినారు. వారి కృషికి ఫలితంగా రాష్ట్ర నాయకత్వం గుర్తించి జిల్లా అధ్యక్షునిగా2 వ సారీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇంకా మునుముందు ప్రజా సమస్యలతో పాటు సామాజిక సేవలో కూడా ముందుండి నడిపించుకుంటూ భవిష్యత్తులో అనేక పదవులు పొందాలని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు అందరూ ఐక్యతతో బహుజన రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని ఈ సమావేశంలో కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి, డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు,ఈదునూరి యాకూబ్, జిల్లా ముఖ్య సలహాదారులు కొంగర సూర్య రావు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తాటికాయల యాకయ్య, జిల్లా నాయకులు తడుగుల జనార్ధన్, విహెచ్పిఎస్ జిల్లా నాయకులు గారే శ్యామ్ ప్రసాద్, కానుకుర్తి శ్రీను,ఇటికాల సంజీవ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా థియేటర్లో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**- కొండేటి శ్రీకాంత్...**

**వర్ధన్నపేట/సెప్టెంబర్ 24(జర్నలిస్ట్ వార్త):** సినిమా థియేటర్లో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని కొండేటి శ్రీకాంత్ అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రం లో భారతీయ్య సినిమా టాకీస్ లో కనీస సౌకర్యాలు లేవని, అది వస్సులకు పాలు పడుతున్నట్లు వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న భారతీయ సినిమా టాకీస్ పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కొండేటి శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట పట్టణ పరిధిలో భారతీయ నాటక కళా సమితి ప్రాం గణంలో ఉన్నటు వంటి భారతీయ టాకీస్ పేరిట నడుస్తున్న సినిమా హాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా సినిమా హాలును నడిపుస్తూ లాభాలు గడిస్తున్నాడు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన వివిధ శాఖల స్థానిక అధికారులు, జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన స్పందిచలేదన్నారు. ఎలాంటి జీఎస్టీ లేకుండా టికెట్లు అమ్మడంతో పాటు నిబంధనలు విరుద్ధంగా పార్కింగ్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు. కనీస మౌళిక సదుపాయాలు లేని ఈ థియే టర్ ను పురపాలక సంఘం కమీషనర్ ఫీల్డ్ విజిట్ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు. జీరో దందాతో టిక్కెట్లు అమ్ముతూ, ఎలాంటి అనుమతులు లేకుండా క్యాంటిన్ నడిపిస్తూ తినుబండారాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నారని తెలిపారు. రూ. 300-500 ధరలుగా టిక్కెట్లు అందిస్తూ కనీసం కుర్చీలు కూడా సరిగా లేవు. వెంటిలేషన్, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ అసౌకర్యం, మూత్రశాలలు లాంటివి ఏమి సరిగ్గా లేకున్నా అప్పుడే రిలీజైన సినిమాలు ఆడటం తమరికి దృష్టికి తీసుకువస్తున్నాము. భారతీయ నాట కళాసమితి ఒక మంచి కళా ఫౌండేషన్ దాని పేరును దిగజార్చే లా ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న ఈ థియేటర్ను వెంటనే మూసివేసి, సదరు నిర్వాహకుడి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.



తేది: 24-09-2025.

శ్రీయుత గౌరవనీయులైన కమీషన్ వర్ధన్నపేట పురపాలక సంఘం గారికి నమస్కరించి వ్రాయునది ఏమనగా.

విషయం: వర్ధన్నపేటలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న భారతీయ టాకీస్ పై ఫిర్యాదు

అయ్యా...!

నేను అనగా కొండేటి శ్రీకాంత్ తండ్రి ఆనందం గ్రామం, పట్టణం వర్ధన్నపేట, మండలం వర్ధన్నపేట జిల్లా వరంగల్ గారిని నా యొక్క ఫిర్యాదు ఏమనగా. వర్ధన్నపేట పట్టణ పరిధిలో భారతీయ నాటక కళా సమితి ప్రాంగణంలో ఉన్నటు వంటి భారతీయ టాకీస్ పేరిట నడుస్తున్న సినిమా హాలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా సినిమా హాలును నడిపుస్తూ లాభాలు గడిస్తున్నాడు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన వివిధ శాఖల స్థానిక అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించకపోవడం పై ఈ ఫిర్యాదును తమరి ద్వారా వారికి కూడా అందించాలని కోరుతున్నాను. ఎలాంటి జీఎస్టీ లేకుండా టిక్కెట్లు అమ్మడంతో పాటు నిబంధనలు విరుద్ధంగా పార్కింగ్ పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారు. కనీస మౌళిక సదుపాయాలు లేని ఈ థియేటర్‌ను పురపాలక సంఘం కమీషనర్ గారు ఫీల్డ్ విజిట్ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. జీరో దందాతో టిక్కెట్లు అమ్ముతూ, ఎలాంటి అనుమతులు లేకుండా క్యాంటిన్ నడిపిస్తూ తినుబండారాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. రూ. 300-500 ధరలుగా టిక్కెట్లు అందిస్తూ కనీసం కుర్చీలు కూడా సరిగా లేవు. వెంటిలేషన్, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ అసౌకర్యం, మూత్రశాలలు లాంటివి ఏమి సరిగ్గా లేకున్నా అప్పుడే రిలీజైన సినిమాలు ఆడటం తమరికి దృష్టికి తీసుకువస్తున్నాము. భారతీయ నాట కళాసమితి ఒక మంచి కళా ఫౌండేషన్ దాని పేరును దిగజార్చే లా ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న ఈ థియేటర్‌ను వెంటనే మూసివేసి, సదరు నిర్వాహకుడు విజయ్ కుమార్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

ఇట్లు

కొండేటి శ్రీకాంత్
8499912385
వర్ధన్నపేట

24-9/2025



